www.bhadradrinews.com

భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily



హైదరాబాద్ సంపుటి: 05 సంచిక: 298 బుధవారం 25-11-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు: 05 వెల : 5

పేకాట స్థావరంపై ఎన్కూరు పోలీసుల దాడి..

- ఐదుగురిపై కేసు నమోదు
- ఒకరు అదుపులో.. నలుగురు పరారీ
- ద్విచక్ర వాహనం, రెండు సెల్‌ఫోన్లు, రూ.7,500 నగదు స్వాధీనం



ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 24 (భద్రాద్రి న్యూస్):

కల్లూరు ఏసీపీ సాంబరాజు ఆదేశాల మేరకు ఎన్కూరు పోలీసుల పేకాట స్థావరంపై దాడి నిర్వహించి ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఎన్కూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని భగవాన్ నాయక్ తండా గ్రామ శివారులో పేకాట నిర్వహిస్తున్నారనే సమాచారంతో పోలీసులు దాడి చేపట్టారు.

దాడి సమయంలో ఐదుగురు వ్యక్తులు పేకాట ఆడుతుండగా, పోలీసులను గమనించి నలుగురు అక్కడి నుంచి పరారయ్యారు. గుగులోతు రమేష్ అనే వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఐదుగురిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు చేపట్టారు.

నిందితుల వివరాలు:

1. గుగులోతు రమేష్ (46), తండ్రి గోపి.
2. బానోత్ కళ్యాణ్ కుమార్ (30), తండ్రి కృష్ణ.
3. బానోత్ కృష్ణ (41), తండ్రి హెమల్లా.
4. బానోత్ రాజా (33), తండ్రి కృష్ణ.
5. ధారవత్ శంకర్ (45), తండ్రి లక్ష్మా.

వీరందరూ భగవాన్ నాయక్ తండా, ఎన్కూరు మండలానికి చెందినవారిగా పోలీసులు తెలిపారు.

స్వాధీనం చేసుకున్న వస్తువులు:

ఒక ద్విచక్ర వాహనం
రెండు సెల్‌ఫోన్లు
రూ.7,500 నగదు

పేకాట, జూదం వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కల్లూరు ఏసీపీ సాంబరాజు హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు.



'సంకల్పం' ఆనందం ఆకాశమంత..

ప్రకృతితో మమేకమైతేనే జీవన విలువలు మెరుగుపడుతాయి ఏఆర్ ఏసీపీ నర్సయ్య తలసేమియా చిన్నారుల వనభోజనాలలో సందడి

మణుగూరు, నవంబర్ 10 (భద్రాద్రి న్యూస్):

ఖమ్మం ప్రతినిధి నవంబర్ 24 భద్రాద్రిన్యూస్ : తలసేమియా చిన్నారుల మల్లెపూల లాంటి చిరునవ్వుల ముందు ప్రకృతి సోయగాలు సైతం కళ్లు చెదిరిపోయాయని.. ఈ వేడుకలతో సంకల్ప సంస్థ ఆనందం ఆకాశాన్ని అంటిందని ఏఆర్ ఏసీపీ నర్సయ్య అన్నారు. ఖమ్మం నగరంలోని గొల్ల గూడెం రోడ్డులో గల చెరుకూరి వారి మామిడి తోటలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తలసేమియా చిన్నారులకు నిర్వహించిన కార్తీక మాస వనభోజనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారులు ఆడిపాడారు. రోజంతా ఉల్లాసంగా గడిపారు. అనంతరం సంకల్ప సంస్థ ఫౌండర్ పి.అనిత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఏసీపీ నర్సయ్య మాట్లాడుతూ కార్తీక మాసంలో అందరూ కలిసి ఆట పాటలు ఆడుకుంటూ, భక్తిభావంతో పూజలు చేసేందుకే వనభోజనాలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ప్రకృతితో ఒకసారి మమేకమైతే మన జీవనం గతం నుంచి ఇప్పటివరకు మిగతా 3లో..

హెచ్.ఎం.ఎస్‌లోకి భారీగా కార్మికుల చేరికలు!

- కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియాల్లో యూనియన్‌కు పెరుగుతున్న ఆదరణ..
- కార్మిక హక్కుల సాధన, సంక్షేమమే హెచ్.ఎం.ఎస్ లక్ష్యం : జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్



ముగిసిన 71వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు



- బాలుర విభాగంలో వరంగల్ విజేత.. బాలికల విభాగంలో మెదక్ జట్టు కైవసం
- క్రీడాకారులకు న్యాయం జరిగేలా బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ గుర్తింపు పునరుద్ధరణకు కృషి : ఎం. శ్రీనివాసరావు

కమలాపూర్ , నవంబర్ 24(భద్రాద్రి న్యూస్):-

హనుమకొండ జిల్లా కమలాపూర్‌లో ఈటెల మల్లయ్య-వెంకటమ్మ స్మారకార్థం నిర్వహించిన 71వ తెలంగాణ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు ఘనంగా ముగిశాయి. ఈ నెల 22, 23, 24 తేదీల్లో కమలాపూర్ మండల బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన బాలబాలికల జట్లు పాల్గొని ప్రతిభ చాటాయి.

ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్ అడ్వైజర్, ఆక్టోపస్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు విద్య, ఉద్యోగాల్లో రావాల్సిన రిజర్వేషన్లు, ఫెడరేషన్ గుర్తింపు పునరుద్ధరణ కోసం తమ వంతు కృషి చేస్తున్నామని తెలిపారు. 2012లో ప్రవేశపెట్టిన 2 శాతం క్రీడా రిజర్వేషన్‌లో బాల్ బ్యాడ్మింటన్‌కు జరిగిన అన్యాయాన్ని సరిచేయడానికి అప్పటి నుంచి ప్రయత్నాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. విద్యలో రిజర్వేషన్ పొందుతున్న క్రీడకు ఉద్యోగాల్లోనూ రిజర్వేషన్ కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఈ అంశంపై అవసరమైతే న్యాయపోరాటం చేపట్టి అయినా హక్కులను సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

అదేవిధంగా బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా గుర్తింపు మిగతా 2లో..

హెచ్.ఎం.ఎస్‌లోకి భారీగా కార్మికుల చేరికలు!

- **కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియాల్లో యూనియన్‌కు పెరుగుతున్న ఆదరణ..**
- **కార్మిక హక్కుల సాధన, సంక్షేమమే హెచ్.ఎం.ఎస్ లక్ష్యం : జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్**

కొత్తగూడెం,నవంబర్ 24(భద్రాద్రి న్యూస్):-

సింగరేణి కార్మికుల హక్కుల సాధనకు నిరంతరం పోరాడుతున్న హింద్ మజ్దూర్ సభ (హెచ్.ఎం.ఎస్) యూనియన్ పట్ల ఆకర్షితులై కొత్తగూడెం ఏరియా, కార్పొరేట్ ఏరియాలకు చెందిన భారీ సంఖ్యలో కార్మికులు యూనియన్‌లో చేరారు. సోమవారం రాత్రి కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ అక్కారపు అశోక్ కుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పలువురు కార్మికులు హెచ్.ఎం.ఎస్ సభ్యత్వం స్వీకరించారు. ఈ సమావేశానికి యూనియన్ జనరల్ సెక్రటరీ రియాజ్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా యూనియన్‌లో చేరిన కార్మికులకు నాయకులు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం రియాజ్ అహ్మద్ మాట్లాడుతూ, హెచ్.ఎం.ఎస్‌పై నమ్మకంతో యూనియన్‌లో చేరిన ప్రతి కార్మికుడికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి, హక్కుల పరిరక్షణకు హెచ్.ఎం.ఎస్ ఎల్లప్పుడూ ముందుండి పోరాడుతుందని స్పష్టం చేశారు. కార్మిక సంక్షేమం, హక్కుల రక్షణే యూనియన్ ప్రధాన ధ్యేయమని భరోసా ఇచ్చారు.

కొత్తగూడెం, కార్పొరేట్ ఏరియాల నుంచి భారీగా కార్మికులు చేరడం యూనియన్‌పై పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనమని, ఈ చేరికలతో హెచ్.ఎం.ఎస్ మరింత బలోపేతమైందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణ ప్రసాద్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ కరుణాకర్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ ఆసిఫ్, కార్పొరేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ తాండ్ర రాయమల్లు, మెయిన్ హాస్పిటల్ సెక్రటరీ బత్తుల కిరణ్, కార్పొరేట్ ఏరియా జాయింట్ సెక్రటరీ దేవగుప్తపు శ్రీనివాస్‌తో పాటు ఇతర ముఖ్య నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



భజన మందిర ఆలయంలో కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

- **కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ కు ఘనంగా సత్కారం**

కొత్తగూడెం, నవంబర్ 24(భద్రాద్రిన్యూస్) :-

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని 58వ డివిజన్‌లో గల భజన మందిర ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకుల ప్రత్యేక ఆహ్వానం మేరకు డివిజన్ కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ ఆలయాన్ని సందర్శించి, స్వామివారిని దర్శించుకున్నారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ గారు, మరియు మాజీ కౌన్సిలర్ వాస భారతీ గారు పేరు మీద ప్రత్యేక అర్చన నిర్వహించి, వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆలయ మర్యాదలతో శాలువా కప్పి ఆయనను ఘనంగా సత్కరించారు.సన్మాన అనంతరం కార్పొరేటర్ మొహమ్మద్ దావూద్ మాట్లాడుతూ "అయ్యగారు నిత్యం పూజించే ఆ భగవంతుని ఆశీస్సులతో పాటు, నన్ను ఆదరిస్తున్న నా ప్రజల ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో బాగుండాలి, అందులో నేను ఉండాలని మనస్ఫూర్తిగా ఆ భగవంతుడిని కోరుకుంటున్నాను అని ఆకాంక్షించారు. తనను ఆలయానికి సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు నిర్వహించి సత్కరించినందుకు ఆలయ అర్చకులకు, కమిటీ సభ్యులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా తమ 58వ డివిజన్ ప్రజలకు, తోటి కార్పొరేటర్లకు కొత్తగూడెం పట్టణ ప్రజలందరికీ పేరుపేరునా కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.



ముగిసిన 71వ రాష్ట్ర స్థాయి జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

మొదటిపేజీ తరువాయి

పునరుద్ధరణ పెండింగ్‌లో ఉండటంతో క్రీడాకారులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ క్రీడా శాఖతో పాటు సంబంధిత అధికారుల దృష్టికి ఈ అంశాన్ని తీసుకెళ్లేందుకు ఈటల రాజేందర్ సహకారం కోరుతున్నామని, క్రీడాకారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామని వెల్లడించారు. ఫెడరేషన్ గుర్తింపు అంశం పరిష్కారమైతే క్రీడాకారులకు జాతీయ స్థాయి పోటీల్లో, పాఠశాల క్రీడా సమాఖ్య పోటీల్లో మరిన్ని అవకాశాలు లభిస్తాయని అన్నారు.

విజేతల వివరాలు

బాలుర విభాగం
మొదటి బహుమతి: వరంగల్
రెండో బహుమతి: ఆదిలాబాద్
మూడో బహుమతి: కరీంనగర్

బాలికల విభాగం

మొదటి బహుమతి: మెదక్
రెండో బహుమతి: ఖమ్మం
మూడో బహుమతి: వరంగల్

ఈ కార్యక్రమానికి కమలాపూర్ మండల బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు పబ్బు సతీష్ అధ్యక్షత వహించారు. గౌరవ అతిథిగా హనుమకొండ డీఎస్పీ కొత్త ప్రశాంత్, క్రీడా పరిశీలకులు, బాల్ బ్యాడ్మింటన్ ఫెడరేషన్, తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రతినిధులు, మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ క్రీడాకారులు, కోచ్‌లు, నిర్వాహకులు పాల్గొన్నారు. టోర్నమెంట్ నిర్వహణలో కీలక పాత్ర పోషించిన ఆర్గనైజింగ్ సెక్రటరీ సుదర్శన్, రాష్ట్ర కార్యదర్శి వి.వి. రమణ, గౌరవ అధ్యక్షుడు బాలసాని రమేష్, మాజీ





కార్యదర్శి రవిచంద్ర కోడూరు, స్పాన్సర్లు ఈటల సమ్మన్న, ఈటల భద్రయ్య తదితరులను ఈ సందర్భంగా అభినందించారు.

వివిధ జిల్లాల బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు, వరంగల్ అడ్‌హాక్ కమిటీ సభ్యులు, గూడూరు సర్పంచ్ బండి వనజ కళాధర్, చీఫ్ రిఫరీ రామకృష్ణారెడ్డి, రిఫరీలు, కోచ్‌లు, మేనేజర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు పాల్గొని పోటీల ముగింపు వేడుకలను విజయవంతం చేశారు.

క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలి: వి.వి .రమణ

క్రీడాకారులు గెలుపు ఓటములు సహజమని క్రీడా స్ఫూర్తితో ముందుకెళ్లాలని రాబోయే రోజుల్లో మంచి ఫీచర్ ఉంటదని తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ వి.వి .రమణ అన్నారు. ఈ టోర్నమెంట్లో సెలక్షన్ అయిన క్రీడాకారులు తమిళనాడులోని దిండిగల్ జరిగే జాతీయ స్థాయికి పంపుదామని తెలిపారు. టోర్నమెంట్ నిర్వహించిన కమలాపురం బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ మరియు హనుమకొండ అసోసియేషన్లకు కృతజ్ఞతలు తెలిపారు. టోర్నమెంట్కు సహకరించిన వ్యాయామ పీటీలు, ఫిజికల్ డైరెక్టర్స్ , వివిధ జిల్లా అధ్యక్ష కార్యదర్శులను , కోచ్ అండ్ మేనేజర్లను , రిఫరెన్స్ లను టోర్నమెంట్ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేశారు.







కరాటే కదనరంగంలో త్రివేణి విద్యార్థుల పతకాల పంట..!

- **ఆల్ ఇండియా ఛాంపియన్‌షిప్‌లో ప్రథమ, ద్వితీయ స్థానాలతో సత్తా**
- **కటా, వెపన్ కటా, కుమిటే విభాగాల్లో విజయకేతనం**

ఖమ్మం, నవంబర్ 24 (భద్రాద్రి న్యూస్):

కరాటే కదనరంగంలో త్రివేణి టాలెంట్ స్కూల్ విద్యార్థులు విజయవిహారం చేశారు. ఖమ్మంలోని ఉర్దూఘర్ షాదీఖానాలో నవంబర్ 22న నిర్వహించిన WFSKO ఆల్ ఇండియా కరాటే ఛాంపియన్‌షిప్-2026 పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచి పలు విభాగాల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. పోటీల్లో తమ నైపుణ్యం, క్రమశిక్షణతో ఆకట్టుకుని పాఠశాలకు విజయాలను అందించారు. టీమ్ వెపన్ కటా విభాగంలో* బి. కీర్తన, ఎ. యోగిత, పి. హర్షిత ప్రథమ స్థానం సాధించి విజేతలుగా నిలిచారు. టీమ్ కటా విభాగంలో బి. ఆరాధ్య ప్రథమ స్థానాన్ని, ఎ. యోగిత, టి. శ్రీతిక ద్వితీయ స్థానాలను సాధించారు. ఇండివిడ్యువల్ కటా విభాగంలో ఎన్. భవిష్య, పి. బెనోని ప్రథమ స్థానాలు సాధించగా, బి. యువతేజ శ్రీ, డి. విష్ణేశ్వర్ రెడ్డి ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు.కుమిటే విభాగంలో డి. విష్ణేశ్వర్ రెడ్డి, పి. చారిత్ జోయెల్, జె. జస్వంత్ ప్రథమ స్థానాలు సాధించి తమ ఆధిపత్యాన్ని చాటారు. విద్యార్థుల విజయాల పట్ల త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, ప్రిన్సిపాల్ రాజేంద్ర ప్రసాద్ హర్షం వ్యక్తం చేస్తూ విజేతలను అభినందించారు. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు కరాటే శిక్షణ అందించిన కోచ్ వీరన్నను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్ స్వప్న, ముస్తఫా, సీఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్, ట్రాన్స్‌పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలకు అభినందనలు తెలిపారు.



నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు

- **ఖమ్మంలో రెండు వివాహ రిసెప్షన్లకు హాజరై వధూవరులకు శుభాకాంక్షలు**
- **ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో సుఖసంతోషంగా జీవించాలని ఆకాంక్ష**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 24 (భద్రాద్రి న్యూస్):-

ఖమ్మం నగరంలో సోమవారం రాత్రి నిర్వహించిన రెండు వివాహ రిసెప్షన్ వేడుకల్లో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. గుట్టల బజార్‌కు చెందిన రావూరి శ్రీనివాసరావు-అరుణ దంపతుల కుమారుడు అఖిల్ వివాహం కామారెడ్డి జిల్లా వాస్తవ్యులు యరమటి వెంకట్‌రావు-అనంతలక్ష్మి దంపతుల కుమార్తె సుమతో శనివారం జరగగా, సోమవారం ఖమ్మంలోని జూబ్లీ పురలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో వివాహ రిసెప్షన్ నిర్వహించారు.

అలాగే మోతీనగర్‌కు చెందిన నెల్లూరి రమేష్-లీల దంపతుల కుమారుడు డాక్టర్ కృష్ణసాయి వివాహం గుంటూరు పట్టణానికి చెందిన గొరిజాల సాంబ శివరావు-పద్మజ దంపతుల కుమార్తె డాక్టర్ శ్వేతాంజలితో శనివారం గుంటూరులో జరిగింది. ఈ వివాహానికి సంబంధించి సోమవారం రాత్రి ఖమ్మం వెలుగుమట్ల సమీపంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో రిసెప్షన్ ఏర్పాటు చేశారు.

ఈ రెండు వేడుకల్లో పాల్గొన్న నామ నాగేశ్వరరావు నూతన వధూవరులను ఆశీర్వదించి, వారు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో పాటు పిల్లాపాపలతో సుఖసంతోషాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో కనకమేడల సత్యనారాయణ, మోరంపూడి ప్రసాద్ రావు, గొడ్డేటి మాధవరావు, బోజెడ్ల రామ్మోహన్ రావు, వాకదాని కోటేశ్వరరావు, తాళ్లూరి శ్రీనివాసరావు, కొడగంటి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



'సంకల్పం' ఆనందం ఆకాశమంత..

మొదటిపేజీ తరువాయి

ఎలా సాగిందో తెలుస్తుందని, పర్యావరణాన్ని కాపాడుకోవాలనే ఉద్దేశం ఇందులో దాగి ఉంటుందని వివరించారు. ఉసిరి చెట్టును లక్ష్మీదేవి స్వరూపంగా భావించి దాని కింద వనభోజనాలు చేయడం మన సంప్రదాయమని తెలిపారు. ఆటపాటలు, భజనలు, ఆనందోత్సాహాల నడుమ సాగిన ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఓలివ్ క్రిష్టో సిస్టమ్స్ సంస్థ అధినేత జి.భారవి మాట్లాడుతూ సంకల్ప సంస్థతో తన ప్రయాణం 12 సంవత్సరాల క్రితం ప్రారంభమైందని, చిన్నారులకు సేవ చేసేందుకు ఆ ప్రయాణం కొనసాగుతుందన్నారు. సంస్థ ఫౌండర్ పి.అనిత మాట్లాడుతూ ఓలివ్ క్రిష్టో సిస్టమ్ అధినేత భారవి సహకారంతో తలసేమియా చిన్నారులకు మందులతో పాటు ఐరన్ చిలేషన్ ఇంజక్షన్ల కోసం మిషన్లను సమకూర్చుకోగలిగామని తెలిపారు. 12 ఏళ్లుగా చిన్నారులకు సేవలందించేందుకు సహకారం అందిస్తున్నారని, తలసేమియా చిన్నారుల కోసం బ్లడ్ బ్యాంక్ ఏర్పాటులో అండగా నిలబడ్డారన్నారు. హైదరాబాద్ కార్యాలయంలో తమ సంస్థ ఉద్యోగుల ద్వారా రక్తదానం చేయిస్తున్నారని కొనియాడారు. ఇటువంటి దాతల సహకారంతోనే చిన్నారులు నిశ్చింతగా జీవిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా దాతలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డి.నారాయణ మూర్తి, ఓలివ్ క్రిష్టో సిస్టమ్స్ సంస్థ బాధ్యులు సుజాత, సంకల్ప సంస్థ కార్యదర్శి ప్రభాకర్, ఉపాధ్యక్షురాలు పి.పావని, ఉదయ్ భాస్కర్, రవిచందర్, ఎన్.ఉపేందర్, కస్తూరి, క్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.





కార్తీక పౌర్ణమి సందర్భంగా పాండురంగ భజన మందిరంలో ప్రత్యేక పూజలు

కొత్తగూడెం ,నవంబర్ 24 (భద్రాద్రిన్యూస్):

కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం పట్టణంలోని పాండురంగ భజన మందిరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించగా, 56వ డివిజన్ మాజీ వార్డు కౌన్సిలర్ బాలిశెట్టి సత్యభామ-సుందర్ రాజ్ దంపతులు (సీనియర్ కాంగ్రెస్ నాయకులు), ఆలయ ఈఓ సులోచన గారు పాల్గొని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక పౌర్ణమి పర్వదినం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది.



నిరుపేద నర్సింగ్ విద్యార్థినికి పరిశ సీతారత్నం ట్రస్ట్ చేయూత

- **అక్షిత నర్సింగ్ విద్యకు రూ.24,500 ఫీజు అందజేత**
- **ప్రతిభావంతులైన పేద విద్యార్థుల ఉన్నత విద్యకు ట్రస్ట్ సేవలు ప్రశంసనీయం : టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి**

ఖమ్మం ప్రతినిధి, నవంబర్ 24 (భద్రాద్రి న్యూస్):-

ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక చేయూత అందిస్తున్న పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని టీజీఓ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అన్నారు. ఆర్థిక ఇబ్బందులు విద్యార్థుల విద్యాభ్యాసానికి అడ్డంకిగా మారకుండా ట్రస్ట్ అందిస్తున్న సహకారం ఎంతో గొప్పదని కొనియాడారు.

పెనుబల్లి మండలం పాత కారాయిగూడెం గ్రామానికి చెందిన తేళ్లూరి వెంకటేశ్వరరావు, ఝాన్సీ దంపతుల కుమార్తె అక్షిత అడవిమల్లేల సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసింది. నర్సింగ్ విద్యను అభ్యసించాలనే ఆశయం ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో టీజీఓ జిల్లా ఉపాధ్యక్షులు టి. శ్రీనివాసరావు చొరవ తీసుకుని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్‌ను సంప్రదించారు. విద్యార్థినికి ఫీజు చెల్లించేందుకు ట్రస్ట్ వెంటనే ముందుకు రావడం అభినందనీయమని మోదుగు వేలాద్రి పేర్కొన్నారు.

మంగళవారం కొణిజర్ల మండల పరిధిలోని గ్రేస్ నర్సింగ్ కళాశాలలో అక్షిత మొదటి సంవత్సరం ఫీజు రూ.24,500 చెల్లించేందుకు సంబంధించిన చెక్కుతో పాటు జ్ఞాపికను ట్రస్ట్ చైర్మన్ పరిశ పుల్లయ్య తేళ్లూరి విద్యార్థినికి అందజేశారు.



ఉద్యమకారుల పాదయాత్రకు అపూర్వ స్పందన

- **అడుగడుగునా ప్రజల నీరాజనాలు..**
- **సంఘీభావం తెలిపిన సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి**

జనగామ నవంబర్ 24
(భద్రాద్రి న్యూస్



తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ తుమ్మ శోభారాణి ఆధ్వర్యంలో చేపట్టిన వరంగల్-హైదరాబాద్ పాదయాత్రకు ప్రజల నుంచి స్పందన లభించింది. యాత్రకు అడుగడుగునా పలువురు సంఘీభావం తెలిపారు. స్టేషన్‌ఘన్‌పూర్‌లో బీసీ రాజ్యాధికార సమితి జనగామ జిల్లా ప్రచార కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు చింతకింది కృష్ణమూర్తి పాదయాత్రలో పాల్గొని మద్దతు ప్రకటించారు. ఉద్యమకారుల హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని ఈ సందర్భంగా కోరారు. పలువురు ఉద్యమకారులు, నాయకులు పాల్గొన్నారు.